To,
The Secretary,
Telangana State Electricity Regulatory Commission (TSERC),

H.No. 11-4-660, 5th Floor, SingareniBhavan,
Red Hills, Lakdikapul, Hyderabad – 500004

TSERC HYDERABAD
INWARD
27 JAN 2023
No. Sign

గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర రెగ్యులేటరీ కమిషన్ వారికి,

విద్యుత్ సంస్థల చార్జీల పెంపు ప్రతిపాదనలపై నా వాదనలను ఈ క్రింద ఇస్తున్నాను.

1. గత సంవత్సరం 6000 కోట్ల రూపాయల కరెంటు చార్జీలను పెంచారు. ఈ సంవత్సరం మరో 16000 కోట్ల రూపాయల భారం ప్రజలపై వేయాలని విద్యుత్ సంస్థలు ప్రతిపాదనలు పెట్టాయి. రైతులకు ఉచిత విద్యుత్తును ఇవ్వడం వల్ల పడిన అదనపు భారం ఇది అని డిస్కంలు చెబుతున్నాయి. రైతులకు ఉచిత విద్యుత్తు అనేది రాష్ట్ర ప్రభుత్వ పథకం. ఆ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. సామాన్య ప్రజలపై ఈ భారం వేయడం సరిగాదు.

2. Additional Consumption Deposit Due (ACD- Due) పేరుతో పెద ప్రజలపై వేలకోట్ల రూపాయల భారం అదనంగా వేస్తున్నారు. ఈ భారాన్ని పేదప్రజలు తట్టుకోలేక పోతున్నారు. వాళ్ళు వినియోగిస్తున్న విద్యుత్తుకు ఎలాగూ ఛార్జీలు కడుతున్నారు. అదనంగా ACDdues పేరుతో ఛార్జీలు వసూలు చేయడం సరికాదు. ACDdues వసూళ్లను తక్షణం నిలిపి వేయాలి.

3. వందల ఎకరాల భూమి ఉన్న భూస్వాములకు, బడా రాజకీయనాయకులకు ఉచిత విద్యుత్తును ఎందుకివ్వాలి. వాళ్ళ ఫామ్ హౌసులకు ఉచిత విద్యుత్తును ఇవ్వడం వల్ల వందల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. వాళ్ళందరికీ మీటర్లు పెట్టి ఛార్జీలు వసూలు చేయాలి.

4. కూరగాయలు, పండ్లు, పూలు (Horticulture పంటలు) పండించుకుంటున్న చిన్న చిన్న రైతులకు ఉచిత విద్యుత్తును ఇవ్వడం లేదు. వాళ్ళ కరెంటు కనెక్షన్ కట్ చేసి లక్షల రూపాయల పెనాల్టీలు వేస్తున్నారు. పోలీసు కేసులు పెడుతున్నారు. కానీ అదే బడా రాజకీయనాయకులు ఫామ్ హౌజులలో ఇవే పంటలు పండించుకుంటే ఎవ్వడూ పట్టించుకోవడం లేదు. మన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు ఉన్న ఫామ్ హౌజులను ఎప్పుడన్నా విద్యుత్ సిబ్బంది తనిఖీ చేశారా? అలాంటి వివరాలుంటే ఇవ్వండి. ఎంతమంది రాజకీయనాయకుల మీద కేసులు పెట్టారు? పెనాల్టీలు వేశారు? వివరాలు ఇవ్వండి.

5. విద్యుత్ సంస్థలు తెలంగాణ వచ్చిన తరువాత నష్టాలలో కూరుకు పోయాయని చెబుతున్నారు. అప్పులు తెచ్చి ఉద్యోగుల జీతాలు చెల్లించే పరిస్థితి ఎందుకు వచ్చింది? ప్రస్తుతం విద్యుత్ సంస్థలకు ఉన్న నష్టాలెన్ని? ఈ వివరాలు దయచేసి ఇవ్వండి. ఈ నష్టాలకు కారణాలు తెలుపగలరు.

6. మొన్నటి వరకూ రైతుల మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని మన ముఖ్యమంత్రి చెప్పాడు. ఇప్పుడు రైతుల ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లు పెదుతామని చెబుతున్నారు. కేవలం చిన్న రైతుల ట్రాన్స్ ఫార్మర్ల కేనా? బడా రాజకీయనాయకుల ఫామ్ హౌజులకు కూడా మీటర్లు పెట్టాలని మీరు ఆదేశాలిచ్చారా? వాళ్లకేమన్నా మినహాయింపు ఉందా? దయ చేసి మొదట మన రాజకీయ నాయకుల ఫామ్ హౌజులకు మీటర్లు పెట్టండి.

7. రైతులకు 24 ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. నేను రాష్ట్రం మొత్తం తిరుగుతున్నాను. ఎక్కడా 24 గంటల ఉచిత విద్యుత్తు లేదు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు విద్యుత్ సంస్థలు, రాజకీయ నాయకులు ఎందుకు చేస్తున్నారు? 24 గంటల కరెంటు ఇస్తున్నామని అదే రైతుల ఇండ్లకు కరెంటుబిల్లులలో అనవసర భారాలు ఎస్తున్నారు. మోటారు వద్ద ఫ్రీ కరెంటు, ఇంట్లో కరెంటు మోత అట్లా తయారయ్యింది రైతుల పరిస్థితి. దయ చేసి రైతులకు ప్రస్తుతం ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారో వివరాలు చెప్పండి. రైతులకు ఉచిత కరెంటు పేరు మీద తెలంగాణ వచ్చిన తరువాత ఎంత ఖర్చు పెట్టారు? ఒక్కో రైతు కనెక్షన్ పై పడిన సగటు భారం ఇప్పది వరకూ ఎంత? అనే వివరాలు ఇవ్వండి.

8. చివరగా రెగ్యులేటరీ కమిషన్ ను ఈ క్రింది విషయాలను కోరుకుంటున్నాను.

   i. ఇప్పటికే సామాన్య ప్రజలు చార్జీల భారం మోయలేకపోతున్నారు. కొత్తగా చార్జీలను పెంచకండి.

   ii. Additional Consumption Deposit Due (ACD- Due) పేరుతో పెద ప్రజలపై వేస్తున్న భారాలను తక్షణం ఆపాలని విద్యుత్ సంస్థలను ఆదేశించండి.

   iii. ఉచిత విద్యుత్తు పేరుతో బడా రాజకీయ నాయకుల ఫామ్ హౌజులకు ఇస్తున్న ఫ్రీ కరెంటును తక్షణం నిలిపివేయండి. అన్నీ ఫామ్ హౌజులకు మీటర్లు పెట్టి ఛార్జీలు వసూలు చేయండి.

   iv. ఇప్పటి వరకూ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు చెందిన ఎన్ని ఫామ్ హౌజుల ను విద్యుత్ సిబ్బంది తనిఖీ చేశారు. ఈ ఫామ్ హౌజులలో అక్రమంగాHorticulture పంటలు పండించుకుంటున్న వారిపై వేసిన పెనాల్టీలు, ఆ పెద్దల వివరాలు ఇవ్వండి.

   v. విద్యుత్ సంస్థల నష్టాల వివరాలు ఇవ్వండి.

vi . ప్రస్తుతం రైతులకు ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారో జిల్లాల వారీ వివరాలు ఇవ్వండి.

9. చివరగా, తెలంగాణ రెగ్యులేటరీ కమిషన్ ముందు నా వాదనలను ప్రత్యక్షంగా వినిపించడానికి అవకాశం కల్పించండి.

ఇట్లు

మీ భవదీయుడు

CH. Naveen Kumar

(Ch. Naveen Kumar)

నా అడ్రెస్:

Q News office

Add :- 1-89/4, Raghavendra Nagar colony, Bhagya Nagar colony, Boduppal, Hydrabad, Telangana. 500092